"మధురమైన పిల్లలూ - మీరు చదువును ఎప్పుడూ మిస్ చేయకూడదు, చదువు ద్వారానే స్కాలర్షిప్ లభిస్తుంది, అందుకే తండ్రి ద్వారా ఏ జ్ఞానమైతే లభిస్తుందో దానిని గ్రహించండి"

ప్రశ్న:- అర్హులైన బ్రాహ్మణులు అని ఎవరినంటారు, వారి గుర్తులను వినిపించండి?

జవాబు:- అర్హులైన బ్రాహ్మణులు ఎవరంటే - 1) ఎవరికైతే బాబా గీతాజ్ఞానం నోటికి కంఠస్థమై ఉంటుందో 2) ఎవరైతే అనేకులను తమ సమానముగా తయారుచేస్తూ ఉంటారో 3) ఎవరైతే అనేకులకు జ్ఞాన ధనము యొక్క దానపుణ్యాలను చేస్తూ ఉంటారో 4) ఎవరైతే ఎప్పుడూ పరస్పరం అభిప్రాయ భేదాలలోకి రారో 5) ఎవరికైతే ఏ దేహధారిలోనూ బుద్ధి వేలాడుతూ ఉండదో, వారు. 6) బ్రాహ్మణులు అనగా ఏ భూతము లేనివారు, దేహ అహంకారాన్ని వదిలి దేహీ-అభిమానులుగా ఉండేందుకు పురుషార్థము చేసేవారు.

ఓం శాంతి. తండ్రి తమ పరిచయాన్ని మరియు సృష్టిచక్ర పరిచయాన్ని ఇచ్చారు. ఈ సృష్టి చక్రము అచ్చంగా అలానే రిపీట్ అవుతుంది అని పిల్లల బుద్ధిలో కూర్చుంది. ఏ విధంగా నాటకాలను తయారుచేస్తారు, మోడల్స్ ను తయారుచేస్తారు, అవి మళ్ళీ రిపీట్ అవుతాయి. పిల్లలైన మీ బుద్ధిలో ఈ చక్రము తిరగాలి. మీ పేరు కూడా స్వదర్శన చక్రధారి కావున ఇది బుద్ధిలో తిరగాలి. తండ్రి ద్వారా ఏ జ్ఞానమైతే లభిస్తుందో, దానిని గ్రహించాలి. ఎంతగా గ్రహించాలంటే, ఇక చివరిలో తండ్రి మరియు రచన యొక్క ఆదిమధ్యాంతములే గుర్తుండాలి. పిల్లలు చాలా బాగా పురుషార్థము చేయాలి. ఇది విద్య. ఈ విద్యను గురించి బ్రాహ్మణులైన మీకు తప్ప ఇంకెవ్వరికీ తెలియదు అని పిల్లలకు తెలుసు. వర్ణాలలో తేడా అయితే ఉంది కదా. మనమంతా కలిసి ఒకటిగా అయిపోవాలి అని మనుష్యులు భావిస్తారు. ఇప్పుడు ఇంతటి ప్రపంచమంతా ఒక్కటిగా అవ్వలేదు. ఇక్కడ మొత్తం విశ్వమంతటిలో ఒకే రాజ్యము, ఒకే ధర్మము, ఒకే భాష కావాలి. అది సత్యయుగములో ఉండేది. విశ్వ రాజ్యాధికారము ఉండేది, దానికి ఈ లక్ష్మీ-నారాయణులు యజమానులుగా ఉండేవారు. అదే విశ్వములోని శాంతి రాజ్యము అని మీరు తెలియజేయాలి. ఇది కేవలం భారత్ యొక్క విషయమే. ఎప్పుడైతే వీరి రాజ్యం ఉంటుందో, అప్పుడు మొత్తం విశ్వమంతటిలోనూ శాంతి ఏర్పడుతుంది. ఇది మీకు తప్ప ఇంకెవ్వరికీ తెలియదు. అందరూ భక్తులే. తేడాను కూడా మీరు చూస్తారు. భక్తి వేరు, జ్ఞానము వేరు. భక్తి చేయకపోతే భూత-ప్రేతాలు ఏవో తినేస్తాయని కాదు. అలా కాదు. మీరు తండ్రికి చెందినవారిగా అయ్యారు. మీలో ఏ భూతాలైతే ఉన్నాయో, అవన్నీ తొలగిపోనున్నాయి. మొదటి నంబరులో ఉన్న భూతము దేహ అహంకారము. దీనిని తొలగించేందుకే తండ్రి దేహీ-అభిమానులుగా తయారుచేస్తూ ఉంటారు. తండ్రిని స్మృతి చేసినట్లయితే ఏ భూతమూ మీ ముందుకు రాదు. 21 జన్మల వరకూ ఏ భూతమూ రాదు. ఈ ఐదు భూతాలూ రావణ సాంప్రదాయానికి చెందినవి. రావణరాజ్యము అని అంటారు. రామరాజ్యము వేరు, రావణరాజ్యము వేరు. రావణరాజ్యములో భ్రష్టాచారులు ఉంటారు మరియు రామరాజ్యములో శ్రేష్ఠాచారులు ఉంటారు. ఈ తేడాను గురించి కూడా మీకు తప్ప ఇంకెవ్వరికీ తెలియదు. మీలో కూడా తెలివైనవారు, చురుకైనవారు ఎవరైతే ఉన్నారో, వారు బాగా అర్థం చేసుకోగలరు, ఎందుకంటే మాయా పిల్లి తక్కువేమీ కాదు. అప్పుడప్పుడూ చదువును వదిలేస్తారు, సెంటర్ కు వెళ్ళరు, దైవీ గుణాలను ధారణ చేయరు. కళ్ళు కూడా మోసం చేస్తాయి. ఏదైనా మంచి వస్తువును చూస్తే దానిని తినేస్తారు. ఇప్పుడు తండ్రి అర్థం చేయిస్తున్నారు - ఈ లక్ష్మీ-నారాయణులు పిల్లలైన మీ లక్ష్యము. మీరు ఈ విధంగా తయారవ్వాలి. ఇటువంటి దైవీ గుణాలను ధారణ చేయాలి. యథా రాజా రాణి తథా ప్రజా, అందరిలోనూ దైవీ గుణాలు ఉంటాయి. అక్కడ అసురీ గుణాలు ఉండవు. అసురులు ఉండరు. బ్రహ్మాకుమార-కుమారీలైన మీరు తప్ప ఈ విషయాలను అర్థం చేసుకునేవారు ఇంకెవ్వరూ లేరు. మీకు శుద్ధమైన అహంకారము ఉంది. మీరు ఆస్తికులుగా అయ్యారు ఎందుకంటే మధురాతి-మధురమైన ఆత్మిక తండ్రికి చెందినవారిగా అయ్యారు. మీకు ఇది కూడా తెలుసు - ఏ దేహధారీ రాజయోగ జ్ఞానాన్ని లేక స్మృతియాత్రను ఎప్పుడూ నేర్పించలేరు, ఒక్క తండ్రియే నేర్పిస్తారు. మీరు నేర్చుకొని మళ్ళీ ఇతరులకు నేర్పిస్తారు. మీకు ఇది ఎవరు నేర్పించారు? మీ గురువు ఎవరు? అని మిమ్మల్ని అడుగుతారు. ఎందుకంటే టీచర్ అనేవారు ఆధ్యాత్మిక విషయాలను నేర్పించరు. వాటిని గురువే నేర్పిస్తారు. పిల్లలకు తెలుసు - మనకు గురువు లేరు, మనకు సద్గురువు ఉన్నారు, వారిని సుప్రీమ్ అని కూడా అంటారు. డ్రామానుసారంగా సద్గురువే స్వయంగా వచ్చి పరిచయాన్ని ఇస్తారు మరియు వారేదైతే వినిపిస్తారో అదంతా సత్యమే అర్థం చేయిస్తారు మరియు సత్యఖండములోకి తీసుకువెళ్తారు. సత్యము ఒక్కరే. ఇకపోతే దేహధారినెవరినైనా స్మృతి చేయడం అసత్యము. ఇక్కడైతే మీరు ఒక్క తండ్రినే స్మృతి చేయాలి. ఏ విధముగా ఆత్మలందరూ జ్యోతిబిందువులో, అలా బాబా కూడా జ్యోతిబిందువు. ఇకపోతే ప్రతి ఆత్మ యొక్క సంస్కారాలు

మరియు కర్మలు ఎవరివి వారివే. ఒకే రకమైన సంస్కారాలు ఉండవు. ఒకవేళ ఒకే విధమైన సంస్కారాలు ఉన్నట్లయితే ముఖకవళికలు కూడా ఒకే విధముగా ఉండాలి. ఎప్పుడూ కూడా ఒకే విధమైన ముఖకవళికలు ఉండవు. కొంచెం తేడా తప్పకుండా ఉంటుంది.

ఈ నాటకమైతే ఒక్కటే, సృష్టి కూడా ఒక్కటే, అంతేకానీ అనేకం కాదు. పైనా, కిందా కూడా ప్రపంచం ఉందని, పైన నక్షత్రాలలలో కూడా ప్రపంచం ఉందని కేవలం ప్రగల్భాలు పలుకుతూ ఉంటారు. ఇది ఎవరు చెప్పారు? అని బాబా అడుగుతారు. అప్పుడు శాస్త్రాల పేరును తీసుకుంటారు. శాస్త్రాలనైతే తప్పకుండా మానవులే ఎవరో వ్రాసి ఉంటారు. ఇదంతా తయారై-తయారుచేయబడిన ఆట అని మీకు తెలుసు. క్షణ-క్షణము మొత్తం ప్రపంచ పాత్ర ఏదైతే నడుస్తుందో, అది కూడా డ్రామా యొక్క తయారై-తయారుచేయబడిన ఆట. ఈ చక్రము ఎలా తిరుగుతుంది, మానవమాత్రులందరూ ఎవరైతే ఉన్నారో వారంతా ఏ విధముగా పాత్రను అభినయిస్తారు అనేది పిల్లలైన మీ బుద్ధిలోకి వచ్చింది. పాత్రను అభినయించేందుకు నంబరువారుగా వస్తారు. బాబా ఎంత బాగా అర్థం చేయిస్తారు. పిల్లలైన మీరు మళ్ళీ ఇతరులకు అర్థం చేయించవలసి ఉంటుంది. పెద్ద-పెద్ద సెంటర్లు తెరవబడుతూ ఉంటాయి, అప్పుడు పెద్ద-పెద్ద వ్యక్తులు అక్కడకు వస్తారు. పేదవారు కూడా వస్తారు. ఎక్కువగా పేదవారి బుద్ధిలో వెంటనే కూర్చుంటుంది. పెద్ద-పెద్ద వ్యక్తులు వచ్చినా కానీ వారికేదైనా పని వస్తే ఇక తీరిక లేదు అని అంటారు. మేము బాగా చదువుతాము అని ప్రతిజ్ఞ చేస్తారు, కానీ ఒకవేళ చదవకపోతే వారికి దెబ్బ తగులుతుంది. మాయ ఇంకా తనవైపుకు లాగేస్తుంది. చదవడమునే ఆపుచేసే పిల్లలు చాలామంది ఉంటారు. చదువును మిస్ చేసినట్లయితే తప్పకుండా ఫెయిల్ అవుతారు. స్కూల్లో మంచి-మంచి పిల్లలు ఎవరైతే ఉంటారో, వారెప్పుడూ వివాహాలకు, ఇటూ-అటూ వెళ్ళడానికి సెలవు తీసుకోరు. మేము బాగా చదివి స్కాలర్షిప్ తీసుకోవాలి అని వారి బుద్ధిలో ఉంటుంది, అందుకే చదువుతారు. ఎప్పుడూ చదువును మిస్ చేసే ఆలోచన చేయరు. వారికి చదువు తప్ప ఇంకేదీ మధురముగా అనిపించదు. మిగతా విషయాల వల్ల అనవసరంగా సమయం వృథా అవుతుంది అని భావిస్తారు. ఇక్కడ చదివించే టీచర్ ఒక్కరే, కావున ఎప్పుడూ చదువును మిస్ చేయకూడదు. ఇందులో కూడా నంబరువారుగా, పురుషార్థానుసారముగా ఉన్నారు. చదివేవారు బాగున్నట్లయితే చదివించేవారికి కూడా చెప్పాలని మనసు కలుగుతుంది అని గమనించడం జరిగింది. టీచర్ పేరు ప్రఖ్యాతమవుతుంది, గ్రేడ్ పెరుగుతుంది, ఉన్నత పదవి లభిస్తుంది. ఇక్కడ కూడా పిల్లల్లో ఎవరు ఎంతగా చదివితే, అంతగా ఉన్నత పదవిని పొందుతారు. ఒకే క్లాస్ లో ఒకరు చదువుకుని ఉన్నత పదవిని పొందుతారు, కొందరు తక్కువ పదవిని పొందుతారు. అందరి సంపాదన ఒకే విధముగా ఉండదు. అంతా బుద్ధిపై ఆధారపడి ఉంది. అక్కడ మనుష్యులు మనుష్యులను చదివిస్తారు. ఇక్కడ అనంతమైన తండ్రి మనల్ని చదివిస్తారు అని మీకు తెలుసు కావున దీనిని బాగా చదువుకోవాలి. నిర్లక్ష్యం చేయకూడదు. చదువును విడిచిపెట్టకూడదు. తప్పుడు మాటలను వినిపిస్తూ కొంతమంది ద్రోహులుగా కూడా అవుతారు. పరమతముపై నడవకూడదు. శ్రీమతము గురించి ఎవరు ఏమి చెప్పినా కానీ - స్వయంగా బాబాయే మనల్ని చదివిస్తున్నారు అని మీకు నిశ్చయముంది కావున ఆ చదువును ఎప్పుడూ వదలకూడదు. పిల్లలు నంబరువారుగా ఉన్నారు, బాబా నంబరువన్. ఈ చదువును వదిలి ఇంకెక్కడికి వెళ్తారు. ఇంకెక్కడి నుండీ ఈ చదువు లభించదు. దీనిని శివబాబా నుండి చదువుకోవాలి. వ్యాపారము కూడా శివబాబాతోనే చేయాలి. కొంతమంది తప్పుడు విషయాలను వినిపించి ఇతరుల ముఖాన్ని తిప్పేస్తారు. ఈ బ్యాంక్ శివబాబాది. ఒకవేళ ఎవరైనా బయట సత్సంగాన్ని ప్రారంభిస్తే, వారంటారు - మేము శివబాబా బ్యాంకులో జమ చేసుకోవాలి, అది ఎలా చేయాలి? పిల్లలెవరైతే వస్తారో, వారు శివబాబా భండారీలో వేస్తారు. ఒక్క పైసా ఇచ్చినా సరే, అది మళ్ళీ 100 రెట్లుగా అయి లభిస్తుంది. శివబాబా అంటారు, మీకు వీటికి బదులుగా మహళ్ళు లభిస్తాయి. ఈ పాత ప్రపంచమంతా అంతమవ్వనున్నది. మంచి-మంచి కుటుంబాల నుండి ఎందరో ధనవంతులు వస్తారు. మాకు శివబాబా భండారము ద్వారా పాలన జరుగడం లేదు అని ఇలా ఎవ్వరూ అనరు. అందరి పాలనా జరుగుతూ ఉంది. కొందరు పేదవారిగా ఉన్నారు, కొందరు షావుకార్లుగా ఉన్నారు. షావుకార్ల ద్వారా పేదవారి పాలన జరుగుతుంది, ఇందులో భయపడే విషయమేమీ లేదు. మేము బాబాకు చెందినవారిగా అవ్వాలి అని చాలా మంది కోరుకుంటారు కానీ అర్హులుగా కూడా ఉండాలి కదా, ఆరోగ్యవంతులుగా కూడా ఉండాలి, జ్ఞానాన్ని కూడా ఇవ్వగలగాలి. గవర్నమెంట్ కూడా అన్నీ పరిశీలించి తీసుకుంటుంది. ఇక్కడ కూడా అన్నీ చూడడం జరుగుతుంది. సేవ చేయగలుగుతారా? నంబరువారుగా అయితే ఉన్నారు. అందరూ తమ-తమ పురుషార్థము చేస్తున్నారు. కొందరు బాగా పురుషార్థము చేస్తూ-చేస్తూ మళ్ళీ ఆబ్సెంట్ అయిపోతారు. కారణముగానో-అకారణముగానో రావడం మానేస్తారు. అప్పుడు ఆరోగ్యము కూడా అలాగే అయిపోతుంది. సదా ఆరోగ్యవంతులుగా తయారుచేసేందుకే ఇవన్నీ నేర్పించడం జరుగుతుంది. ఎవరికైతే అభిరుచి ఉంటుందో వారు, స్మృతి ద్వారానే మా పాపాలు అంతమవుతాయి అని భావిస్తారు, అటువంటివారు బాగా పురుషార్థము చేస్తారు. కొందరైతే

అనవసరంగా టైమ్ పాస్ చేస్తున్నారు. తమను తాము చెక్ చేసుకోవాలి. తండ్రి అర్థం చేయిస్తున్నారు - నిర్లక్ష్యము చేసినట్లయితే, వీరు ఎవరినీ చదివించలేరు అన్నది అర్థమైపోతుంది.

బాబా అంటున్నారు - 7 రోజులలో మీరు అర్హులైన బ్రాహ్మణ-బ్రాహ్మణీలుగా అవ్వాలి, కేవలం నామమాత్రపు బ్రాహ్మణ-బ్రాహ్మణిలు వద్దు. ఎవరి నోటిలోనైతే బాబా యొక్క గీతాజ్ఞానము కంఠస్థమై ఉంటుందో వారే బ్రాహ్మణ-బ్రాహ్మణీలు. బ్రాహ్మణులలో కూడా నంబరువారుగా ఉంటారు, ఇక్కడ కూడా అలాగే. చదువుపై అటెన్షన్ లేకపోతే వెళ్ళి ఏమవుతారు. ప్రతి ఒక్కరూ తమ పురుషార్థాన్ని చేయాలి. సేవ యొక్క ఋజువును ఇవ్వాలి, అప్పుడు వీరు ఇటువంటి పదవిని పొందుతారు అని అర్థమవుతుంది. మళ్ళీ అది కల్పకల్పాంతరాల కొరకు నిశ్చితమైపోతుంది. ఒకవేళ చదవకపోతే, చదివించకపోతే - నేను పూర్తిగా చదవలేదు, అందుకే చదివించలేకపోతున్నాను అని లోలోపల భావించాలి. బాబా అంటారు - మీరు చదివించేందుకు అర్హులుగా ఎందుకు అవ్వరు? ఎంతవరకని బ్రాహ్మణిని పంపించాలి! మీ సమానముగా తయారుచేయలేదా! ఎక్కడైతే బాగా చదువుకుంటారో వారికి సహాయం చేయాలి. చాలామందికి పరస్పరం అభిప్రాయ భేదాలు ఉంటాయి. కొంతమంది ఒకరికొకరు పేలాడుతూ చదువును వదిలేస్తారు. ఎవరైతే చేస్తారో, వారే పొందుతారు. పరస్పరం ఒకరి మాటలలోకి ఒకరు వచ్చి మీరు చదువును ఎందుకు వదిలేస్తారు? ఇది కూడా డ్రామా. భాగ్యములో లేదు. రోజు-రోజుకు చదువు జోరు పెరుగుతూ ఉంటుంది. సెంటర్లు తెరవబడుతూ ఉంటాయి. ఇది శివబాబా ఖర్చు కాదు, ఇదంతా పిల్లల ఖర్చు. ఈ దానం అన్నింటికన్నా మంచిది. ఆ దానం వలన అల్పకాలిక సుఖము లభిస్తుంది, మరియు దీని వల్ల 21 జన్మల ప్రారబ్ధము లభిస్తుంది. ఇక్కడకు మనం నరుని నుండి నారాయణునిగా అయ్యేందుకు వస్తామని మీకు తెలుసు, కావున ఎవరైతే బాగా చదువుతారో వారిని ఫాలో చేయండి. ఎంత రెగ్యులర్ గా చదువుకోవాలి. ఎక్కువగా దేహాభిమానంలోకి వచ్చి చాలా కొట్లాడుకుంటారు. తమ భాగ్యముపై అలుగుతారు. అందుకే మెజారిటీ మాతలది. పేరు కూడా మాతలదే ప్రసిద్ధమవుతుంది. డ్రామాలో మాతల ఉన్నతి కూడా నిశ్చితమై ఉంది.

బాబా మధురాతి-మధురమైన పిల్లలకు చెప్తున్నారు - స్వయాన్ని ఆత్మగా భావిస్తూ నన్నొక్కరినే స్మృతి చేయండి, ఆత్మాభిమానులుగా అయి ఉండండి. అసలు శరీరమే లేకపోతే ఇతరుల మాటలను ఎలా వింటారు. నేను ఒక ఆత్మను, ఇప్పుడు నేను ఇక తిరిగి వెళ్ళాలి అని పక్కా అభ్యాసము చేయండి. తండ్రి అంటారు, వీటన్నింటినీ త్యాగం చేయండి మరియు తండ్రిని స్మృతి చేయండి. దీనిపైనే మొత్తమంతా ఆధారపడి ఉంది. తండ్రి అంటారు, వ్యాపారాలు మొదలైనవి చేసుకుంటూ ఉండండి, 8 గంటలు వ్యాపారము, 8 గంటలు విశ్రాంతి, మిగిలిన 8 గంటలు ఈ గవర్నమెంట్ సేవను చేయండి. అది కూడా మీరు నాకు చేయడం లేదు, మొత్తం విశ్వ సేవను చేస్తారు. దీని కొరకు సమయాన్ని కేటాయించండి. ముఖ్యమైనది స్మృతియాత్ర. సమయాన్ని వృథా చేయకూడదు. ఆ గవర్నమెంట్ సేవను 8 గంటలు చేస్తారు, దాని వల్ల ఏమి లభిస్తుంది! వెయ్యి, రెండు వేలు, ఐదు వేలు... ఈ గవర్నమెంట్ సేవను చేయడం ద్వారా మీరు పదమాపదమపతులుగా అవుతారు. కావున ఎంత హృదయపూర్వకంగా సేవ చేయాలి. అష్టరత్నాలు తయారయ్యారంటే మరి తప్పకుండా 8 గంటలు బాబాను స్మృతి చేసి ఉంటారు. భక్తి మార్గములో ఎంతగానో స్మృతి చేస్తారు, సమయాన్ని వృథా చేసుకుంటారు కానీ ఏమీ లభించదు. గంగా స్నానాలు, జపతపాదులు చేయడం ద్వారా తండ్రి లభించరు కావున వారసత్వము లభించదు. ఇక్కడైతే మీకు తండ్రి నుండి వారసత్వము లభిస్తుంది. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. శ్రీమతాన్ని వదిలి ఎప్పుడూ పరమతముపై నడవకూడదు. తప్పుడు మాటలలోకి వచ్చి చదువు నుండి ముఖాన్ని తిప్పుకోకూడదు. అభిప్రాయ భేదాలలోకి రాకూడదు.

2. స్వయాన్ని పరిశీలించుకోవాలి - మేము ఎక్కడా నిర్లక్ష్యం చేయడం లేదు కదా? చదువుపై పూర్తి అటెన్షన్ ఉందా? సమయాన్ని వ్యర్థం చేయడం లేదు కదా? ఆత్మాభిమానిగా అయ్యానా? ఆత్మిక సేవను హృదయపూర్వకంగా చేస్తున్నానా?

వరదానము:- ఆత్మిక అథారిటీతోపాటు నిరహంకారులుగా అయ్యి సత్య జ్ఞానము యొక్క ప్రత్యక్ష స్వరూపాన్ని

చూపించే సత్యమైన సేవాధారీ భవ

ఏ విధంగా వృక్షములో ఎప్పుడైతే సంపూర్ణ ఫలాల అథారిటీ వస్తుందో, అప్పుడు ఆ వృక్షము ఒంగుతుంది అనగా నిర్మానంగా అయ్యి సేవ చేస్తుంది, అదే విధంగా ఆత్మిక అథారిటీ కల పిల్లలు ఎంతటి గొప్ప అథారిటీలుగా ఉంటారో అంతటి నిర్మానులుగా మరియు సర్వులకు స్నేహులుగా ఉంటారు. అల్పకాలిక అథారిటీ కలవారు అహంకారులుగా ఉంటారు, కానీ సత్యతా అథారిటీ కలవారు అథారిటీతోపాటుగా నిరహంకారులుగా కూడా ఉంటారు - ఇదే సత్యమైన జ్ఞానానికి ప్రత్యక్ష స్వరూపము. సత్యమైన సేవాధారి యొక్క వృత్తిలో ఎంతటి అథారిటీ ఉంటుందో, వారి వాణిలో అంతే స్నేహము మరియు నమ్రత ఉంటాయి.

స్లోగన్:- భాగ్యానికి ఆధారము త్యాగము, త్యాగము లేకుండా భాగ్యము లభించదు.